



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, నవంబర్ 27, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

**సేకరణ కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలి**

**ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**రైతు పండగను కలెక్టర్లు విజయవంతం చేయాలి**

హైదరాబాద్ : రాష్ట్రంలో ధాన్యం సేకరణను త్వరగా పూర్తి చేయా లని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లతో పాటు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ సజావుగా సాగేలా పర్యవేక్షించేందుకు జిల్లాల వారీగా నియమితులైన ఇన్‌చార్జి మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం..మంగళవారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన

(మిగతా 2వ పేజీలో)

## బీఆర్ఎస్ వెంట్రుకను కూడా పీకలేడు

### సిరిసిల్లకు సన్నాసి కలెక్టర్‌ను తీసుకొచ్చారు

### శైలజ మృతి ప్రభుత్వ హత్య: కేటీఆర్



హైదరాబాద్ : 'ఆరు గ్యారెంటీలు నూరు రోజుల్లో అమలు చేస్తామని అర గ్యారంటీగా మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు అమలు చేశారు. మాట్లాడితే కేసులు పెడుతున్నారు. నన్ను కూడా ఎట్లా పట్టుకోవాలి? ఎట్లా కేసులు పెట్టాలోనని చూస్తున్నారు. పెట్టుకుంటే పెట్టుకోనీ పర్వాలేదు. ఒక్కొక్కటిగా చేస్తున్న తప్పులు, అరాచకాలు, అవినీతి, అక్రమాలు తప్పకుండా బయట పెడుతూనే ఉంటాం. ఎవరి అయ్యకూ భయపడబోం' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 29న చేపట్టనున్న దీక్ష దివస్ సందర్భంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సిరిసిల్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, తెలంగాణ భవవన్‌లోనూ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 నిబంధన ఆ?ధారంగానే తెలంగాణకు సాధించుకున్నామని, అంబేద్కర్ చూపిన బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదం స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం అంబేద్కర్‌కు రుణపడి ఉంటామన్నారు. సిరిసిల్ల ప్రజల కోరిక, కేసీఆర్ దయతో ఏర్పడిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టరేట్ అద్భుతంగా కట్టుకున్నామని, ఒక కాంగ్రెస్ కార్యకర్త కలెక్టర్‌గా వచ్చి కూర్చున్నాడని అన్నారు. బీఆర్ఎస్ నాయకులను సీదా పార్టీ మారాలని కలెక్టర్ చెబుతాడా? అని ప్రశ్నించారు. ఇలాంటి సన్నాసులను తీసుకొచ్చి కక్ష సాధింపుతో రాజకీయం చేస్తున్నారని, అయినా.. బీఆర్ఎస్ వెంట్రుక కూడా ఎవడూ పీకలేడని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి కాదు, వాని తాత, జేజమ్మ దిగివచ్చినా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలను ఏమీ చేయలేన్నారు. 29ని దీక్షా దివ్‌సగా,

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో కులగణన చరిత్రాత్మకం!

అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలో చేస్తాం..

కుల గణన ఆధారంగా విధానాలు రూపొందిస్తాం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

కులగణన అంటే బీజేపీకి భయమని విమర్శ



## ఫడణవీసే కొత్త సీఎం!

ప్రకటనకు మరో 3 రోజులు?

సీఎం పదవికి శిందే రాజీనామా.. ఆపద్ధర్మ సీఎంగా కొనసాగింపు



## విపక్షాలు వికృతంగా ప్రవర్తిస్తున్నాయి

అధికారులపై దాడులు చేయించడం తగదు

విపక్షాలకు మంత్రి కోమటిరెడ్డి హితవు




## హాయ్ చెప్తే..అంత డ్రామా చేస్తారా: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : తాను వ్యాపారవేత్త అదానీతో హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో భేటీ అయ్యానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు.ఈ విషయమై పొంగులేటి మంగళవారం మాట్లాడారు. 'అదానీ నేను హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో లిఫ్ట్ దగ్గర కలిశాం. పాత పరిచయంతో అదానీకి హాయ్ చెపితే దానికి ఇంత డ్రామా చేస్తారా? అదానీతో పదేండ్లు అంటకాగింది బీఆర్ఎస్ పార్టీ. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అదానీతో చాలా ఒప్పందాలు చేసుకుంది. అదానీకి బీఆర్ఎస్ ఇచ్చిన కాంట్రాక్టులు రద్దు చేయాలా వద్దా క్లియర్‌గా చెప్పండి. మనసులో ఏదో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వంపై అదానీ మార్క్ వేస్తారా?మా నాన్న తర్వాత మీ నాన్ననే ఎక్కువగా నమ్మాను.ఐదేళ్లు తడిబట్టతో నా గొంతు కోశారు'అని పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు.

## మూసీ కబ్జాదారులపై క్రిమినల్ చర్యలు

**అధికారులకు స్పష్టం చేసిన హైకోర్టు**

**సుప్రీం మార్గదర్శకాల ప్రకారం ఆక్రమణదారులకు నోటీసులిచ్చి తదుపరి చర్యలు చేపట్టాలి**



హైదరాబాద్ : మూసీ నది పరీవాహకంతోపాటు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లో కబ్జాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చని అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. దీనిపై పూర్తి సర్వే నిర్వహించాలని సూచించింది. ఇందుకు పిటిషనర్లు, ఆక్రమణదారులు సహకరించాలని చెప్పింది. అవసరమైతే అధికారులకు భద్రత కల్పించాలని పోలీసులును ఆదేశించింది. హైదరాబాద్ కొత్తపేట్‌లోని న్యూ మారుతీనగర్‌వాసులు దాఖలు చేసిన పిటిషన్‌లో ఈ మేరకు విచారణను ముగించింది. అధికారులు తమ ఇళ్లను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ న్యూ మారుతీనగర్‌కు చెందిన చింతపల్లి సుబ్రమణ్యం సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జీహెచ్‌ఎంసీ నుంచి అన్ని అనుమతులు తీసుకున్నాకే లేఅవుట్ వేసి ఇళ్లు కట్టుకున్నామని.. ఆస్తిపన్ను, నల్లా పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని పిటిషనర్లు పేర్కొన్నారు. అందువల్ల తమ ఇళ్లను కూల్చకుండా అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి.. అధికారులకు, పిటిషనర్లకు పలు సూచనలు చేస్తూ తీర్పు వెలువరించారు.

**హైకోర్టు సూచనలివీ...**

- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, రివర్ బెడ్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆక్రమణదారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి ఆక్రమించినట్లు తేలితే వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలి.
- మూసీ నది పునరుజ్జీవం ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన వ్యక్తులకు సమగ్ర సామాజిక%-%ఆర్థిక సర్వే నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన విధానాల ప్రకారం అనువైన ప్రదేశాల్లో అధికారులు వసతి కల్పించాలి.
- పట్టణాభివృద్ధి శాఖ 2012లో జారీ చేసిన జీవో 168 ప్రకారం ఇచ్చిన బిల్డింగ్ రూల్స్‌ను కచ్చితంగా పాటించాలి.
- మూసీలోని ఎఫ్‌టీఎల్, రివర్ బెడ్ జోన్‌లోని కేసుల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వర్సెస్ ఫిలోమినా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కేసులో హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం జారీ చేసిన మార్గదర్శకాలతోపాటు

(మిగతా 2వ పేజీలో)



## ఈవీఎంలు వద్దు.. మాకు బ్యాలెట్ పేపర్లే కావాలి: ఖర్గే

న్యూఢిల్లీ : భారత్‌లో ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుం టున్నట్లు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక్ అభియాన్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్యాలెట్ పేపర్‌కు తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మానుకో వాలని బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి నమస్కరించి భక్తిని ప్రదర్శిస్తుంటారని, లోపల మా త్రం రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ జోడో యాత్ర చేపట్టారన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు అన్నివర్గాల ప్రజలు కదిలివచ్చారని తెలిపారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 స్థానాలకు గాను 230 స్థానాలను కైవసం చేసుకొని అధికారాన్ని దక్కించుకున్న విషయం తెలిసిందే.



## నూతన సూపర్ లగ్జరీ బస్ ను ప్రారంభం

విశాఖపట్నం వార్త మిర్రర్ : విశాఖ స్టీల్ సిటీ డిపో లో నూతన బస్ సర్వీస్ లంకెల పాలెం నుండి స్టీల్ ప్లాంట్ స్కూల్ ఉన్న సెక్టార్ 12 ,జనరల్ హాస్పిటల్ కు మరియు నూతన సూపర్ లగ్జరీ బస్ ను గౌ,శ్రీ పల్లా శ్రీనివాసరావు %మీూా% గాజువాక వారి చేతులు మీదుగా ప్రారంభం అయినది ఈ కార్యక్రమంలో గౌ,,శ్రీ B. అప్పలనాయుడు, విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి వారు,శ్రీ గౌతమ్ చటర్జీ ,K.గంగాధర్ డిపో మేనేజర్లు ,శ్రీ. పి.శ్రీనివాస్ అసిస్టెంట్ డిపో మేనేజర్,మెకానికల్ ఫోర్ మెన్ భూషణం,రామకృష్ణ, మరియు కార్మిక అసోసియేషన్ నాయకులు. రామకృష్ణ,శంకరరావు, సాయిరాం,ప్రకాష్ ,ఉమ,నాయుడు హాజరు అయ్యారు



## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన నగర పోలీస్ కమిషనర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు.

విశాఖపట్నం వార్త మిర్రర్ : నగర పోలీసు కమిషనర్ గారి కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపి గారు భారత రాజ్యాంగం ప్రస్తావన చేస్తూ భారత రాజ్యాంగాన్ని 26, నవంబర్ 1949 న రాజ్య సభ ఆమోదం తెలపడం జరిగిందని, తదుపరి 26 జనవరి, 1950 నుండి అమలులోకి వచ్చిందని తెలిపి, పోలీస్ అధికారులు, సిబ్బంది రాజ్యాంగబద్ధంగా నడవాలని ప్రతిజ్ఞ చేపించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులు, చట్టాలే ప్రజలకు రక్షణ. రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ గుర్తుపెట్టుకోవాలి. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఊహించి రాజ్యాంగం రచించారు. రాజ్యాంగానికి లోబడి ప్రతి ఒక్కరూ పనిచేస్తూ దేశాభి వృద్ధిలో పాలుపంచుకోవాలి. రాజ్యాంగ పరిరక్షణలో పోలీస్ శాఖ పాత్ర ముఖ్యమైనది. పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలి.



## సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

నేరేడుగొమ్ము నవంబర్ 26 వార్త మిర్రర్ : నేరేడుగొమ్ముమండల పరిధిలోని పెద్దమునిగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. గత పాలకులు గ్రామాలలో ఎటువంటి అభివృద్ధికి తోడ్పడలేదని తన దృష్టికి రావడంతో గ్రామ కాలనీవాసుల సమస్యలు తీర్చడం కోసం సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,పాప నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, చందంపేట మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్,గిరి యాదయ్య,సురేందర్ రెడ్డి, కేతావత్ రమేష్ నాయక్, శభాష్ నాయక్,జైపాల్ నాయక్,బంగారి,ముత్యాలు,బాబు రామ్ నాయక్, హేమ్లు నాయక్, మకట్ లాల్, డీఈ జీవన్ సింగ్, ఏఈ ఇందిరా,రాజు నాయక్, ఎంపీడీఓ ప్రవీణ్ శ్రీధర్, ఏపీఓ ఇర్మియ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ 75.వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బద్దం ధనుంజయ్ గౌడ్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1949 నవంబర్ 26న ఆమోదం పొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చి, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సామరస్యానికి మార్గదర్శకంగా డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి అద్భుతమైన మార్గదర్శకమన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్తలను స్మరించడం మన బాధ్యత అని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3తోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని గుర్తు చేశారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ కూడా త్వరగా చెల్లించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు రవాణా సమస్యలు తలెత్తకుండా తగినన్ని లారీలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. సన్నాలకు బోనస్‌గా క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుండడంపై రైతులు ఆనందంతో ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో

# తెలంగాణలో కులగణన చరిత్రాత్మకం!

### తెలంగాణలో కుల గణన చరిత్రాత్మకం!
### అధికారంలోకి వచ్చిన ప్రతి రాష్ట్రంలో చేస్తాం..
### కుల గణన ఆధారంగా విధానాలు రూపొందిస్తాం
### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
### కులగణన అంటే బీజేపీకి భయమని విమర్శ



న్యూఢిల్లీ, నవంబరు 26 : తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కులగణన చేపట్టిందని, ఇదో చరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తెలంగాణ తరహాలోనే కులగణన చేపడతామని ప్రకటించారు. తెలంగాణలో కుల గణన ఫలితాల ఆధారంగా విధానాలు రూపొందిస్తామని తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ నేతృత్వంలో నిర్వహించిన 'సంవిధాన్ రక్షక్ అభియాన్' సభలో రాహుల్ ప్రసంగించారు. తెలంగాణలో ప్రారంభించిన కులగణన అధికారిక భాగస్వామ్య ప్రక్రియ కాదన్నారు. తొలిసారి కులగణనను ప్రజా భాగస్వామ్య ప్రక్రియగా మార్చామని చెప్పారు. ఒక గదిలో 10–15 మందితో కూర్చుని కుల గణనను రూపొందించలేదన్నారు. తెలంగాణలోని దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఇలా.. ప్రజలందరి భాగస్వామ్యంతో కుల గణన చేపడుతున్నామని చెప్పారు.

**కుల గణన అంటే బీజేపీకి భయం..**

కుల గణన అంటేనే బీజేపీ భయపడుతోందని రాహుల్ ఎద్దేవా చేశారు. కుల గణన, రిజర్వేషన్లు 50 శాతం కంటే పెంచడం ద్వారానే అందరికీ సమన్యాయం చేయగలమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తెలంగాణ, కర్ణాటకలో అదే చేస్తున్నామని, భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా వెంటనే దళితులు, ఆదివాసీలు, వెనకబడిన వర్గాలు, మైనారిటీలు, నిరుపేదల సమగ్ర వివరాలను సేకరిస్తామని స్పష్టం చేశారు. ఈ వేదికపై రోహిత్ వేముల ఫొటో ఉందని, ప్రజల కోసం ఎంతో మాట్లాడాలనుకున్న ఆయన గొంతును నొక్కేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యువత కలలకు వ్యతిరేకంగా యంత్రాంగం పనిచేస్తోందని మండిపడ్డారు. అదానీ, అంబానీ, టాటా, బిర్లాలు ఆదివాసీలా? దళితులా? అని రాహుల్ ప్రశ్నించారు. దేశాన్ని కేవలం 90 మంది నడిపిస్తున్నారని నివేదికలు చెబుతున్నాయని గుర్తుచేశారు. దీనివల్ల దళితులు, ఆదివాసీలు, ఓబీసీ వర్గాలకు దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరెస్సెస్, ప్రధాని మోదీ ఆ 90 మందికి అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమాజంలోని రుగ్మతలు తొలగిపోవాలంటే కుల గణనతోనే సాధ్యమని చెప్పారు. రాహుల్ వంటి నేత దేశానికి అవసరమన్నారు. తెలంగాణలో చేపట్టిన కుల గణన దేశానికి దిక్సూచిగా నిలుస్తుందని చెప్పారు.

## భారత రాజ్యాంగ హక్కులు ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి

### ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కొండ మల్లేపల్లి నవంబర్ 26 వార్త మిర్రర్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తాలూకా కమిటీ కన్వీనర్ జిల్లా రాములు.ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టార్చ్ దగ్గర భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమల్లేపల్లి ఎస్.ఐ రామ్ మూర్తి యాదవ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల అలంకరణ చేసి భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఎస్.ఐ రామ్ మూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అన్నారు. ప్రపంచ దేశాల కెల్లా భారతేశ్వర రాజ్యాంగం దృఢమైనటువంటిది గొప్పది అని యావత్ భరత దేశ ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారా ప్రాథమిక హక్కులు విధులు బాధ్యతలను అందించిన మహోన్నతమైనటువంటి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ రచన కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పూర్తిగా తీసుకోవాలన్నారు, భారతదేశంలో ప్రజలందరికీ హక్కునిచ్చి మనిషిని మంచిగా చూసే గొప్ప సంకల్పాన్ని భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డది అన్నారు, యువతీ యువకులు ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు, కొండమల్లేపల్లి వి.ఓ డా కు నాయక్ ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న. డా,, బుర్రి వెంకన్న. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందని అన్ని కులాల జాతుల వారికి సమాన హక్కులను కల్పించినటువంటి భారత రాజ్యాంగం గొప్పతనం గురించి వాళ్లు కొని ఆడారు ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు ఏ ఐ ఎస్ ఎస్ డి నాయకులు ధర్మపురం శ్రీను. ఏకుల సురేష్ గ్యార యాదగిరి.డివిజన్ నాయకులు ఊరే సురేష్ చేపూరి రాజేష్ కండల వెంకన్న. కూర సాలయ్య అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి.ప్రసాద్ చే పురి లక్ష్మయ్య. ఆడెపు.శోభన్ బాబు ఇరిగి రవి సహదేవ్ లు చంటి. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ డీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పెరిక వెంకటేశ్వర్లు కందుల చంటి తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏకే లా అసోసియేషన్ కార్యాలయన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ :: దేవరకొండపట్టణ పరిధిలోని మీనాక్షి ప్లాజా భవన్ సముదాయం వద్ద ఏర్పాటు చేసిన ఏకే లా అసోసియేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఏకే లా అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి,ఎర్ర కృష్ణ జంభవ్ న్యాయవాది ని శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా,మాజీ ఎంపీపీ జాని యాదవ్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల ఆంజనే యులు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ శివయ్య, న్యాయ వాదులు యాదయ్య, రావి కుమార్,జగదీశ్వర్,యువ నాయకులు అశోక్ గౌడ్,సుభాష్ నాయక్,పార్టీ నాయకులుగడ్డం వెంకటయ్య గౌడ్,కొర్ర రవి నాయక్ పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి వాసుపల్లి 5000 సాయం

### సూపర్ సిక్స్‌ను తక్షణమే అమలు చేయాలి
### జగనన్న ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగించాలి...
### మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి" గణేష్ కుమార్



విశాఖపట్నం వార్త మిర్రర్ : ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదుకున్నారు. పేదవాళ్లకి అందిస్తున్న సహాయ సహకారంలో భాగంగా 38 వ వార్డుకు చెందిన చేపల బంగారు రాజుకు రూ. 5000 ల నగదు ను మంగళవారం ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి అందజేశారు. మదర్ థెరిస్సా, బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేదలకు అందిస్తున్న ఆర్థిక సాయం తనకెంతో సంతృప్తినిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి మెరుగైన విద్యా, వైద్యం పేదలకు అందించారని, అలాగే ప్రతి మధ్య పేద తరగతి కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపాయి అవినీతి లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అర్థ సంవత్సరం గడిచినప్పటికీ పేదవాడికి ఒక్క సంక్షేమం కూడా అందలేదని విమర్శించారు. జగనన్న హయంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన మెడికల్ కాలేజీలు, నూతన పోర్టు నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా, బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలిచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఒక్క సిక్స్ కూడా కొట్టలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు పేదలకు చేరవేసేలా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో 37 వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 35 వార్డు అధ్యక్షులు కనకా రెడ్డి, లింగం శ్రీను, దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ అప్పారావు, గనగళ్ల రామరాజు, చింతకాయల వాసు ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందాలి

### భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ.

మిర్యాలగూడ, నవంబర్ 26:- ( వార్త మిర్రర్)రాజ్యాంగబలాలు ప్రతి ఒక్కరికి దరిచేరినప్పుడే సమాజంలో సామాజిక న్యాయం సమకూరుతుందని భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ అన్నారు. మంగళవారం స్థానక వేములపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగం ఆమోదింపబడిన రోజు సందర్భంగా ప్రిన్సిపాల్ దీన సుజాత అధ్యక్షతన విద్యార్థులకు రాజ్యాంగం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ పేదరికం నిరుద్యోగం ఆదాయ అ సమానతలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉన్నాయని అన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచబడిన 51 ఏ హెచ్ లోని శాస్త్రీయ దృక్పథాన్ని పాలకులు ప్రజలు పాటించినప్పుడే మూడవ విశ్వాసాలు లేని ఆధునిక సమాజం వృద్ధి చెందుతుందని అన్నారు.పతనం తరం విద్యార్థుల చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ రాష్ట్ర నాయకులు జె. కొండల్ రెడ్డి, రామ కమలహాసన్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## సికింద్రాబాద్ లో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుక

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26... రాజ్యాంగ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సికింద్రాబాద్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన పవిత్ర గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్,భాస్కర్, గిరి, చంద్రశేఖర్, అంబాల రాజేశ్వర్, గడ్డం ప్రసాద్, బాచి, శివప్రసాద్, పి.విజయ్ న్యాయవాది సురేందర్,జీవీ కృష్ణ పాల్గొన్నారు.



## శ్రీనివాస శర్మ నూతన గృహంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

వనస్థలిపురం అభ్యుదయ కాలనీ లో బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ దంపతులు తమ నూతన గృహంలో చేపట్టిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని స్వాములు ఘనంగా నిర్వహించారు. అనంతరం పగిడిమర్రి శ్రీనివాస శర్మ దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, అక్కనపల్లి వీరయ్య, నీళ్ల లింగస్వామి గౌడ్, గురు స్వాములు కోటేశ్వర స్వామి, గోవింద్ స్వామి, రవీందర్ రెడ్డి స్వామి, రజినీకాంత్ స్వామి, ఆంజనేయస్వామి, నరేందర్ రెడ్డి స్వామి నరేందర్ స్వామి తదితరులు పాల్గొన్నారు



## బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస్ శర్మ నూతన గృహంలో అయ్యప్ప పడిపూజ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

వనస్థలిపురం అభ్యుదయనగర్ లో బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ దంపతులు తమ నూతన నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వాములు కోటేశ్వర స్వామి, గోవింద్ స్వామి రజినీకాంత్ స్వామి, ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప. అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణంతో బ్రహ్మర్షి శ్రీనివాస శర్మ నూతన గృహం మార్మోగింది. ఈ పడిపూజ మహోత్సవానికి అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప స్వామి భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు. పగిడిమర్రి శ్రీనివాస శర్మ దంపతులు స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నీళ్ల లింగ స్వామి గౌడ్, అక్కనపల్లి వీరయ్య, సతీష్, గోవర్ధన్ రెడ్డి, సురపల్లి వెంకటేశ్వర్లు తదితరులు అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఓయూ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఓయు విసి కుమార్ మొలగారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26... దేశ ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన భారతరాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరుడిగా దేశ సమగ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమలు ద్వారా దేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు జరిగిన విషయాన్ని ప్రొఫెసర్ కుమార్ గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్న భారత్... త్వరలోనే ప్రపంచానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని, విలువలను చిట్టచివరి వ్యక్తివరకు చేరవేసే బాధ్యత అధ్యాపకులుగా మనందరిపైనా ఉందని హితవు పలికారు. రాజ్యంగ మౌళిక సారాన్ని విషదీకరించి... ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు భాగస్వాములవ్వాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని మరింత పరిపుష్టం చేస్తూ... ఉజ్వల భవిష్యత్తు దిశగా భారత ప్రగతి ప్రస్తానంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తనదైన పాత్ర పోషిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓయూలోని డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో




పెద్ద ఎత్తున విద్యార్థులతో పాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేంద్ర నాయక్, ప్రొఫెసర్ మంగు, ప్రొఫెసర్ సైద అజీమ్ ఉన్నిసా, డాక్టర్. కె. అరుణా దేవి హాజరయ్యారు. 75ఏళ్ల భారత రాజ్యాంగ వార్షికోత్సవాన్ని ఓయూ లోని ఆర్ట్స్, సైన్స్, లా, నిజాం కళాశాల, పీజీ లా కళాశాల సహా క్యాంపస్, అనుబంధ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు.

## అందరూ చదువుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక దిశ నిర్దేశం చేసిన రోజు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు, భారతదేశంలో కుల మత ప్రాంత భేదం లేకుండా అన్ని వర్గ ప్రజలకు ఒకే రూల్ అండ్ రెగ్యులేషన్ అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అనగారిన వర్గాల ప్రజలబతుకులో వెలుగులు నింపినటువంటి రోజు భారత రాజ్యాంగ దినము, అందరూ చదువుకునే హక్కు ఓటు హక్కు ఈ దేశ సంపదలో అందరూ సమానంగా జీవించే విధంగా రాజ్యాంగంలో ఎన్నో హక్కులను మనకు అందించినటువంటి మహనీయుల త్యాగాలను గుర్తించుకుంటూ భారత రాజ్యాంగాన్ని కాపాల్సిన బాధ్యత పాటించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉంది, అని తెలిపారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శంకర్‌పల్లి నవంబర్:26:(వార్త మిర్రర్)

శంకర్‌పల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో ఈరోజు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సామాజిక సమరసత సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ఉపాధ్యాయులు క్లుప్తంగా వివరించి ప్రతిజ్ఞ చేయించారు. సమాన అవకాశాలు, స్వేచ్ఛను కల్పిస్తున్న భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి, దేశ సమగ్రతకు పాటుపడాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఇటీవల జరిగిన కానిస్టేబుల్ పోటీ పరీక్షలలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన అరవింద్, వెంకట్ లు ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఈనెల 30వ తేదీన ఉద్యోగంలో చేరుతున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహ విభాగ్ కన్వీనర్ దామోదర్ రెడ్డి, బచ్చు రామ్మోహన్, నర్సింలు, అనిశెట్టి సురేష్, శ్రీపాల్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, అరవింద్, సంగమేశ్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష పాల్గొన్నారు.



## ఓటర్ లిస్ట్ జాబితా పై సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ వెంకయ్య గౌడ్

శంకర్‌పల్లి, నవంబర్:26:(వార్త మిర్రర్)

శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో పొలిటికల్ పార్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్టు జాబితాలో మార్పుల చేర్పుల విషయంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ ఈనెల 30వ తేదీన ఎంపీడీవో కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, బిజెపి తరపున బండమీది వెంకన్న, కాంగ్రెస్ తరపున పొడవు శ్రీనివాస్, సిపిఎం తరపున మల్లేష్, సిపిఐ తరపున చంద్రయ్య పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముంబై వాసులు

శంకర్‌పల్లి: నవంబర్ 24: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం ముంబై వాసులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి.. ముంబై వాసులు వీణసతీష్ షా దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ముంబై వాసులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి, నవంబర్:26:(వార్త మిర్రర్)

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ సభ్యులు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత డా. రోజా భారతి మాట్లాడుతూ 2025 జనవరిలో విడుదల కాబోతున్న సినిమా పోస్టర్ ను ఆలయ ఆవరణలో శివుని ఆశీస్సులతో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. చిత్ర యూనిట్ ను ఆలయ కమిటీ శేష వస్త్రాలతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, లీలావతి, గోపాల్, ప్రమోద్ ఉన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన శ్రీరామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 26.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం శ్రీరామ్ శివకుమార్ వినతిపత్రం అందజేశారు.



## దక్షిణాది గ్రేటర్ హైదరాబాద్ దళిత సంఘాల జేపీసీ చైర్మన్గా గట్టు అశోక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26.... దక్షిణాది ఉద్యమాన్ని గ్రేటర్ హైదరాబాద్ లో విస్తరణ భాగంగా 59 దళిత కులాలను ఏకం చేస్తూ దక్షిణాది గ్రేటర్ హైదరాబాద్ దళిత సంఘాల జేపీసీ చైర్మన్ గా గట్టు అశోక్ గౌరవ అధ్యక్షులు గా బూడాలా విజయ భాస్కర రావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆంజనేయులు వైస్ చైర్మన్ గా మన్నే సత్తయ్యజనరల్ సెక్రటరీ గా జీజ్ రత్నం జాయింట్ సెక్రటరీ గా ప్రభుదాస్లను డి.జేపీసీ జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మంగళవారం తార్నాక లోని కార్యలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తెలిపారు ఈ కార్యక్రమం లో డి ...జెఎసి కళమండలి చైర్మన్ పలాది శ్రీకాంత్ డీ..జేపీసీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సుంకే సంపత్ డి..6 ఛానల్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రగతిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగ దినోత్సవం అనేది భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజును గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజని,1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, ఈ రోజు భారత రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, అందించిన సేవలను స్మరించేందుకు, రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, విధులను గుర్తుచేసుకునేందుకు పాటిస్తారని, భారతీయులుగా రాజ్యాంగ విలువలు మరియు నైతికతలను అనుసరించడంపై శ్రద్ధ పెంచడం లక్ష్యమని, ప్రజాస్వామ్య విధానాలు మరియు రాజ్యాంగ హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని,2015 లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని, అప్పటి నుండి ఇది ప్రతిష్ఠాత్మకంగా జరుపుకుంటున్నారని అన్నారు.



## ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల ఆటపాటలతో అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో రామాజిపేట, అల్లిపూర్, ఇటిక్యాల గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా ప్రజలకు చైతన్య పరిచేందుకై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజా పాలన మరియు కుటుంబ సర్వే పైన ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా వారి ఆటపాటలతో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలు ప్రజలను చైతన్యపరచడంలో అగ్రగామిగా ఉన్నారని వీరు ఇలాంటి అవగాహన కార్యక్రమాలతోని ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసి చక్కటి కార్యక్రమాలను రూపొందిస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో, ఎంపీఓ, పంచాయితీ సెక్రటరీలు, సాంస్కృతిక సారధి కళాకారులు రాగుల పరుశురాం, ఎములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్, పంచరి ప్రవీణ్, భోగే అశోక్, కారం రాజ్ కుమార్, సురేష్ నాయక్, కోట రమ్య, రాజేశ్వరి, రామడుగు పోచయ్య పాల్గొన్నారు.



## దర్గా కమిటీ హాలు నిర్మాణం పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే సబితకు వినతి పత్రం అందచేసిన మైనారిటీ నాయకులు

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 26 : మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని మహేశ్వరం గ్రామ హజరత్ సయ్యదినా కమల్ షావలి దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్ ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా ఎమ్మెల్యే కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్. ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాబీరుద్దీన్. యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ నవాజ్ తదితరులు ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.



## శ్రీవారి సేవలో కిచ్చెన్న

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 26 : అమీర్ పేటలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.దేవాధి దేవుడికి ప్రత్యేక పూజలు చేసి... మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కెఎల్ఆర్ కోరుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మన గోశాలకు పశుగ్రాసం అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ఏనుగంటి లత-భాస్కర్ గోమాతల పై తన ఉదారతను చాటుకున్నారు. రాయికల్ పట్టణ శివారులోని మన శివాలయం ఆవరణలో ఉన్న మన గోశాలలో పశు గ్రాసం కొరత ఏర్పడినట్లు తెలుసుకుని మంగళవారం రోజున ఒక్క ట్రాక్టర్ వరిగడ్డిని దానం చేశారు. ఇట్టి గడ్డి కట్టలను దశమందం మధు వారి ట్రాక్టర్ లో ఉచితంగా తీసుకోని వచ్చారు. ఈ సేవా కార్యక్రమం లో కోల శంకర్, మనోహర్, శివ లు గోమాతల గ్రాసానికి తమ వంతుగా సేవా చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గోమాత లకు గ్రాసం దానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాగే ప్రతి ఒక్కరు గోశాలకు పశు గ్రాసం అందించి గోవులను రక్షించాలని కోరారు. మంచి మనుసుతో, సేవాదృక్పథం తో గోమాతలకు గ్రాసం అందించిన అందరికి పేరు పేరున మన శివాలయం తరుపున ధన్యవాదములు తెలిపారు. వీరిని పలువురు గ్రామ ప్రజలు నాయకులు అభినందించారు.



## గిరిజన తండాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,

వార్త మిర్రర్ శంషాబాద్ గిరిజన గ్రామపంచాయతీ తండాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని మదన్ పల్లి పాత తండా గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్డు అండర్ డ్రైనేజ్, బీటి రోడ్ నిర్మాణాలతో మంచినీటి సౌకర్యానికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి తన్విరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, ఎంపీడీవో మున్ని, ఎంపీ ఓ ఉష,వార్డు సభ్యులు,సోనా, హనీయా,లాల్ సింగ్, శంకర్, శాలియా నాయక్, కో ఆప్షన్ నెంబర్,మాజీ ఎంపిటిసి గుడాల కృష్ణయ్య, పిఏసిఎస్ చైర్మన్ శ్రావణ్ కుమార్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనే గౌని శ్రీకాంత్ గౌడ్, కాసుల చంద్రశేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మల్లారెడ్డి, జుర్కి రమేష్, రాజు, చందా,వెంకట్,ప్రేమ దాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ జాతీయ నాయకుడిగా ఉస్మానియా విద్యార్థి నాయకుడు జీవన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26 ..ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గౌరఖ్ పూర్ కేంద్రంగా జరుగుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) 70 వ జాతీయ మహాసభల్లో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు జీవన్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఏబీవీపీ జాతీయ నాయకత్వం నియమించింది.నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్నపటి నుండి ఎ.బి.వి.పి లో చురుకైన పాత్ర పోషిస్తూ విద్యార్థుల సమస్యలపై తన దైన శైలిలో పోరాడుతూ, తెలంగాణ ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొని విద్యార్థులను సమీకరించి ఉద్యమం ముందుకు నడవడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.ఉద్యమంలో మరియు విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ అనేక సార్లు జైలుకు వెళ్ళారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో సంస్కృత విభాగం నుండి ఉన్నత విద్య పూర్తి చేసిన ఆయన మన సంస్కృతి, సాంప్రదాయాలపై ఉన్న మక్కువతో సంస్కృత విభాగంలో పరిశోధన చెసే దిశగా కదులుతున్నారు.గతంలో ఎ.బి.వి.పి నిజాం కళాశాల సెక్రెటరీగా, అధ్యక్షునిగా, ఉస్మానియా యూనివర్శిటీ సెక్రెటరీగా, సెంట్రల్ జోన్ ఇంఛార్జ్‌గా, సిటీ జాయింట్ సెక్రెటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ గా, సికింద్రాబాద్ విభాగ్ కన్వీనర్, స్టేట్ జాయింట్ సెక్రటరీగా, స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ గా, భాద్యతలు నిర్వర్తించి నేడు జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు.ఈ నియామకం పట్ల జీవన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యునిగా భాద్యత అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ జాతీయ నాయకుడిగా నియమితులవడంతో తనపై భాద్యత మరింత పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సమస్యలు, నిరుద్యోగులు సమస్యల వలయంలో ఉన్నారని, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలతో నాణ్యమైన విద్య కొరవడదంతో పాటు, కనీస మౌలిక వసతుల్లేక పూర్తిగా నిర్వీరమైన పరిస్థితి నెలకొందని, విద్యా రంగానికి ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించడంతో ప్రభుత్వ పాఠశాలల నుండి యూనివర్సిటీల వరకు మౌళిక వసతుల కల్పన లేకపోవడంతో పాటు, పాఠశాల, కళాశాల విద్యార్థునులకు సంబంధించి కనీస సదుపాయాలు లేవని అనేక సర్వేలు చెబుతున్నా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడకపోవడం దురదృష్టమని, పేద విద్యార్థుల చదువులకు ఉపకరించే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేయడం హేయమైన చర్యనన్నారు, అదేవిధంగా ప్రభుత్వం వసతి గృహాల్లో ఆహార కల్తీతో విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వం చలించక పోవడం అత్యంత అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై విద్యార్థి, నిరుద్యోగుల్లో చైతన్యపరిచి వారి భాగస్వామ్యంతో ఏబీవీపీ భారీ ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నాయకులు.

### ఉద్యమకారులను గులాబీ నేతలు నట్టేట ముంచారు.

### హస్తం పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్.



తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 26 : కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు పూర్తి న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి కిచ్చెన్న ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేథావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి... తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తమకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు ఉద్యమకారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణానాయక్, నర్సింహాచారి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహా, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు కండువాలు కప్పుకున్నారు.

## మాల సోదరులు భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి: బోరెల్లి సురేష్




సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 26 ..తెలంగాణ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మాలలు మద్దతు పలికి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అన్నారు. ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్ క్యాస్ట్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చని,అందుకు మాలలు మాదిగలు చేస్తున్న ఉద్యమానికి మద్దతు పలకాలని ఎవరి జనాభా ఎంత ఉంటే వారికంత రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల ఆవరణంలో ఉన్న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల అస్తిత్వ ఉద్యమానికి మాలలు మద్దతు ప్రకటించి మాల మాదిగల మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టాలని అన్నదమ్ముల రాజ్యాంగపలాలు పంచుకోవాలని అన్నారు. ఇంతకుముందు ఉషామహర కమిషన్ కూడా రాజ్యాంగ విలువలకు లోబడి ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అనే తీర్పు మాల సోదరులు గుర్తు చేసుకోవాలని అన్నారు. 2004 చెన్నయ్య కేసు లో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం మాలలు మద్దతు మాదిగలకు ఇవ్వాలని అన్నారు. భారత అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలలు స్వాగతించి మద్దతు ప్రకటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి అరె కంటి శ్రీకాంత్, నాయకులు సందీప్, వెంకటేష్, రమాకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 16 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం పడిగాపులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26 ....2008 డీఎస్సీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఏజెన్సీ లో ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన అభ్యర్థులు మంగళవారం రోజు ముఖ్యమంత్రి కి ప్రజా భవన్లో వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఇటీవల ప్రస్తత ప్రభుత్వము 2008 సంవత్సరము డీఎస్సీ అర్హత సాదించిన అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిప్రకారం ఉపాధ్యాయులుగా నియమించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ విషయం మీద ఇస్లావత్ వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు హనుమకొండ డిఇఓ ఆఫీసులో మా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ సెప్టెంబర్ 2024 లో జరిగింది.2008 సంవత్సరం లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుద్యగుల కోసం 6 లక్ష ఉపాధ్యాయ ఉద్యోగాలు కు నోటిఫికెటిన్ విడుదల చేసింది.16 సంవత్సరాలు తర్వాత కూడా 2008 డీఎస్సీ లొఅర్హత సాదించిన నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తామని సుభవార్త ప్రకటించింది కూడాకాంగ్రెస్ ప్రభుత్వమే 2008 సంవత్సరం నుంచి ఇప్పటివరకు నిరుద్యోగులుగా జీవనం గడుపుతున్నామని తమ బాధలు తెలియజేశారు. నిరుద్యోగుల జీవితంలో వెలుగు నింపబోయే ప్రభుత్వానికి మా యొక్క ధన్యవాదములు అతి త్వరలో మాకు నూతన ఉపాధ్యులుగా నియమించి మాకు న్యాయం చేయవలిందిగా 2008 డీఎస్సీ లో అర్హత సాధించిన ఏజెన్సీ బాధితులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జాటోతు సోమ్లా నాయక్, ఇస్లావత్ వెంకన్న, భూక్యవాలు ,ఇస్లావత్ రాములు పాల్గొన్నారు.



## రోడ్డు బాగు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం

### -ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షుడు దాసరి ప్రకాష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బంగారుగడ్డ ప్రాంతంలో డ్రైనేజీ నీళ్లు నాగులకుంటలో కలవకుండా డైరెక్ట్ గా పైప్ లైన్లు ఏర్పాటు చేయుటకు బంగారుగడ్డ నుండి తంగడపల్లికి వెళ్ళుదారని డ్రైనేజీ కోసం పూర్తిగా తవ్వి మట్టిని రోడ్డుపైన పోశారు. అదే దారిలో మండల విద్యా అధికారి కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల సుమారు 700 మంది విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారని వెంటనే రోడ్డు బాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షుడు దాసరి ప్రకాష్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆ దారి గుండా కళాశాలకు వెళ్లాలన్న, పాఠశాలకు వెళ్లాలన్నా నాన్న అవస్థ పడవలసి వస్తుందని అన్నారు.డ్రైనేజీ నీరు నిలవడంతో దోమలు, దుర్వాసన విపరీతంగా ఉండడంతో అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఆ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేసి విద్యార్థుల, కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశానని తెలిపారు. ఆయనతోపాటు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్, డివైఎఫ్ఐ జిల్లా సభ్యులు నత్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు..



## రాజ్యాంగ దినోత్సవం రోజున లంబాడి నాయకుల అక్రమ అరెస్టులు

### లగచర్ల లంబాడి రైతులను న్యాయం చేయాలి

### ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలంధర్ నాయక్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 26:( వార్త మిర్రర్)జలంధర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవ రోజున స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందించే ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగంగా ఎంతో ప్రసిద్ధి పొందిన రాజ్యాంగం మనది అలాంటి రోజున భారతదేశం మొత్తం సంబురాలు జరుపుకుంటున్న రోజున లంబాడి నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం సిగ్గుచేటు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన భూములు లాక్కుంటూ అణిచివేతలకు పాల్పడుతుంటే మరోవైపు బి ఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్ధి కోసం గిరిజనుల జీవితలతో చెలగాటమాడుతుందని లగచర్ల గిరిజన రైతులకు న్యాయం చేయాలని చలో రాజ్ భవన్ తెలంగాణ గవర్నర్ గారికి గిరిజన రైతుల అరెస్టుల విషయం లో వినతిపత్రం ఇవ్వకుండా ఆడ్డుకోవడం బాధాకర విషయం అని పేర్కొన్నారు అరెస్టు అయినా వారిలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలందర్,మండల అధ్యక్షులు కొర్ర దేవా నాయక్,జరుపుల జగన్ నాయక్ ఉన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26

చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని మరిచిపోయి కేవలం ఒకటి రెండు కులాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు భారతదేశంలో ఎన్నో కుట్రలు జరిగాయని దీనిని తిప్పి కొట్టవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజల పైన ఉన్నదని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలందరి తలరాతలు మార్చిన మహోన్నత గ్రంథం అని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ ఫలాలు ఇప్పటికి అందరికి అందలేకపోతున్నాయి. ప్రభుత్వాలు ఇప్పటికైనా భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ఫలాలను అందరికి అందేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, ఉదరి వెంకటేష్ మహాజన్, తూర్పుంటి యాదయ్య, కట్టెల లింగస్వామి, ఉదరి శ్యాంసుందర్, ఆరుట్ల లింగస్వామి, ఉదరి యాదయ్య, బద్రి గాలయ్య, చింతకింది సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సపరిపాలన ఆమోదముద్ర.

## ప్రగతిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 75 వ భారత రాజ్యాంగం దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సీఐ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పరిషత్ దాన్ని కులం కషంగా పరిశీలించి 1949 సంవత్సరం నవంబర్ 26న ఆమోదించింది. 1950 జనవరి 26వ రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నాటి నుంచి భారత గణతంత్ర దేశంగా మారింది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రాత్మక సందర్భానికి నవంబర్ 26 వ తేదీకి 75 ఏళ్ల పూర్తవుతున్నాయి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన విధంగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ కొరగొని లింగస్వామి,బోదుల నరసింహ,ఆరుట్ల యాదయ్య,బోదుల బిక్షపతి, పస్తం గంగ రాములు, ఉదరి గణేష్,దళిత సంఘాల నాయకులు బోయ లింగస్వామి,ఆరుట్ల లింగస్వామి, బోదుల రామచంద్ర,పురు శంకరయ్య,ఆరుట్ల నరేష్, ఉదరి రాకేష్, బోదుల మహేష్,తదితరులు పాల్గొన్నారు..



## చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వివిధ 20 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్లో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో 20 వార్డుల ముఖ్య కార్యకర్తల నిర్వహించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ బలోపేతానికి వార్డుల వారీగా కార్యకర్తలు కృషి చేయాలనీ రానున్న గ్రామ పంచాయతీ ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపాలిటీ ఎన్నికలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు ఇంచార్జి పబ్బురాజు గౌడ్,మాజీ జడ్పీటీసీ చిలకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్, కౌన్సిలర్ బాబా షరీఫ్, కోయడ సైదులు,కొరగోని లింగస్వామి, బండమీద మల్లేష్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ,సుందగల సతీష్, మునిసిపల్ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి,మోదుగాల రమేష్ గౌడ్, బొబ్బిల మురళి, కేతరాజు, అచ్చయ్య,బొంగు జంగయ్య గౌడ్, అనుభయ్,చింతల సాయిలు, రమేష్, సుర్కంటి రాంరెడ్డి, దేవరాజు,చెరుకు లింగస్వామి, ఎస్.కె జానీ బాబు, ఆవుల యేసు, తదితరులు పాల్గొన్నారు.



## దాతృత్వాన్ని చాటుకున్న న్యాయవాది మల్లేపల్లి జగన్

కల్వకుర్తి నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- అనారోగ్యంతో సూగురి వెంకటమ్మ అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, న్యాయవాది మల్లెపల్లి జగన్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండల పరిధిలోని ఎర్రవెల్లి గ్రామంలోని మృతురాలు వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, తనవంతుగా 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తనవంతుగా జిల్లా పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తూ,ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. మృతురాలు వెంకటమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని న్యాయవాది మల్లెపల్లి జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి కొండల్,జమ్ముల నాగేష్,ఎండి హుస్సేన్, ఎస్.రాజు,నేనావత్ దేవేందర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26చౌటుప్పల పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపు నిచ్చినారు. మంగళవారం రోజున కందాల రంగారెడ్డి భవనంలో సిపిఎం మండల, మున్సిపల్ పట్టణ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బండారి నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎండి. జహంగీర్ పాల్గొన్నారు. తనంతరం మాట్లాడుతూ ప్రధానంగా చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలలో గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల గురించి చర్చించుకొని రాబోవు కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, చిన్న నీటి వనరులకు కీలకమైన కాలువల పూర్తి కోసం, బస్వాపురం ప్రాజెక్టు, శివన్న గూడెం, గన్నమల్ల రిజర్వాయర్ల పూర్తి కోసం ఉద్యమాలు రూపొందించబోతున్నామని తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య పరంగా ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన ఎయిమ్స్ పూర్తిచేసి అన్ని రకాల వైద్యం అందించడంతో పాటు జిల్లా కేంద్ర హాస్పిటల్ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని రకాల వసతులను డాక్టర్లను నియమించు వైద్యం అందించాలని, విద్య పరంగా భువనగిరి చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో జిల్లా కేంద్రంలో ఇంజనీరు, పీజీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాద భావజాలం పైన ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ మహాసభలలో చర్చించబోతున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం ఈ ప్రాంత ప్రజలంతా అన్ని రకాలుగా సహకరించి ఆతిథ్యమిచ్చి మహాసభలను జయప్రదం చేయాలని జహంగీర్ గారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. పాషా, బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, తడక మోహన్, రాయగిరి కృష్ణయ్య, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, ఉష్కాగుల శ్రీను, ఉష్కాగుల రమేష్,పల్లె మధు కృష్ణ,ఎండి ఖయ్యూం, ఎండి రేష్మ, రోడ్డ సోని, బత్తుల దాసు, పల్లె శివ,బోదాసు వెంకటేష్, ఆనగంటి రాజు, బొడ్డు రాజు,బత్తుల లక్ష్మయ్య,తిగుళ్ల శ్రీను, తదితరులు పాల్గొనడం జరిగింది..

# రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ కు పూలమాల సమర్పించిన కృష్ణ భీం



వార్త మిర్రర్ నవంబర్ 26 నవాబ్ పెట్:-నవాబ్ పేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ భీం మాట్లాడుతు భారత రాజ్యాంగం 1949 వ సంవత్సరం నవంబర్ 26 వ తేదీన ఆమోదం పొందింది. డా. బి. ఆర్. అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పందేంది రోజులు ఎంతో శ్రమించి నూతన రాజ్యాంగం మనకు అందించారు. భారత రాజ్యాంగంలో 7600 సవరణలు వచ్చాయి. దీనిలో నుండి 2473 సవరణలు తొలగించబడ్డాయి. 1950 జనవరి 26 న అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సభకు సమర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఎంతో ఆవేదనతో మన దేశ భవిష్యత్ గురించి చెప్పిన మాటలను ఎవరూ పట్టించుకోవడం లేదు. అంబేద్కర్ ఆవేదనతో ఈ రోజు నుండి మనం వైరుధ్యాలతో నిండిన జీవితంలోకి ప్రవేశించబోతున్నాము. రాజకీయాల్లో సమానత్వాన్ని కలిగి ఉంటాము, కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత ఉంటుంది. మనం ఈ వైరుధ్యాన్ని త్వరలో అధిగమించాలి, లేకుంటే ఎవరైతే ఈ అసమానత నుండి బాధపడతారో వారు రాజ్యాంగ పరిషత్తు చాలా కష్టపడి నిర్మించుకున్న రాజకీయ ప్రజాస్వామ్యాన్ని కూల్చివేస్తారు. అనారోగ్యంతో అంబేద్కర్ ఎంతగానో శ్రమించి భారత రాజ్యాంగం అందించారు. 1948 చివరి వారానికల్లా రాజ్యాంగం చిత్తు ప్రతిని పూర్తి చేసారు. రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి ఈ చిత్తు ప్రతిని అందచేయగా దేశ ప్రజల అభిప్రాయం తెలుసుకొనేందుకు చర్చలు జరపడానికి 8 నెలల కాలం పట్టింది. పేరుకే రాజ్యాంగ రచన కమిటీ 8 మంది సభ్యులు ఉన్నారు కానీ ఏ ఒక్కరూ అంబేద్కర్ తో కలిసి రాజ్యాంగ రచన చేయడానికి కలిసి రాలేదు. ఒక్క అంబేద్కర్ మాత్రమే. రాజ్యాంగం రచించారు 1947 లో సుమారు 15 రోజులు కంటిమీద కునుకు లేకుండా అంబేద్కర్ రచించారు. అనారోగ్యంతో ఉన్న అంబేద్కర్అసుపత్రికి వెళ్ళకుండా రాజ్యాంగ రచన చేశారు. అంబేద్కర్ కు మధుమేహం, కాళ్ళ నొప్పులు ఇంత బాధతో కూడా అంబేద్కర్ సంతోషంగా మనదేశం కోసం రాజ్యాంగ రచన భారాన్ని తన భుజంపై మోసారు. వైద్యం కోసం ఆసుపత్రికి వెళితే రాజ్యాంగ రచన పని అగిపోతుంది అని ఇంట్లోనే ఇన్సులేషన్ వేయించుకొంటూ హెూమియో వైద్యంతో అంబేద్కర్ పనిచేశారు 1948 నవంబర్ రాజ్యాంగ చిత్తుప్రతిని రాజ్యాంగ పరిషత్తు ముందు ఉంచారు 1946 లో అంబేద్కర్ భారత రాజ్యాంగ సభకు తర్వాత డ్రాఫ్టింగ్ కమిటీ కి ఎన్నికయ్యారు. మనమంతా అనేక కులాలుగా విడిపోయి ఉన్నప్పటికీ మనదేశం సమైక్యంగా ముందుకు సాగుతుందనడంలో నాకెలాంటి సందేహం లేదుబాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో అనారోగ్యంతో ఉన్నప్పుడు డా. సవితా కబీర్ వైద్య సేవలందించారు. ఇలాంటి సమయంలో అంబేద్కర్ తనకు మొదటి భార్య అప్పటికే కాలం చేయడంతో తనను చూసుకోవడానికి మరొక వివాహం చేసుకోవాలి అని అనుకున్నారు 1948 ఏప్రిల్ 15 న ఇంట్లోనే పౌర వివాహాల చట్టం కింద డిప్యూటీ కమీషనర్ సమక్షంలో నమోదు చేసుకొన్నారు కేవలం 15 మంది సన్నిహితులు మధ్య అంబేద్కర్ వివాహం జరిగింది అంబేద్కర్ కు వైద్య సేవలు చేసిన సవితా కబీర్ ధన్యురాలుడా. అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగం రచించారు. చాలామంది అంబేద్కర్ ఒక్కడే రాజ్యాంగం రచించారు అని ఒప్పుకుంటారు ఈ మధ్య కొందరు కావాలని అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగం వ్రాయలేదంటూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. భారత రాజ్యాంగ రచన కమిటీలో సభ్యుడు టి.టి. కృష్ణమాచారి మాటలను మనందరం గమనించాలి సభ రాజ్యాంగ కమిటీకి ఏడుగురు సభ్యులు నియమించింది. అయితే ఒక సభ్యుడు ముందే రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో మరొకరికి ఇచ్చారు ఇంకో సభ్యుడు చనిపోయినప్పటికీ ఆయన స్థానాన్ని పూరించలేదు ఇంకో సభ్యుడు అమెరికాలో ఉండిపోయారు ఆ స్థానమూ అలాగే ఉండిపోయింది మరో సభ్యుడు ప్రభుత్వ ప్రభుత్వ వ్యవహారాల్లో తలమున్కలై ఉండేవారు. ఇంకొకరిద్దరు ఎప్పుడూ ఢిల్లీకి దూరంగా ఉండేవారు అనారోగ్య కారణాల వల్ల తరచూ హాజరు కాలేకపోయారు. తత్ఫలితంగా మొత్తం భారమంతా డా. అంబేద్కర్ పైనే పడింది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఆయన అనితర సాధ్యంగా పూర్తి చేశారు ఆయన ఎంతైనా అభినందనీయులు మన రాజ్యాంగ రచన ఏకైక వ్యక్తి కృషితో సాగింది వ్యక్తి డా. అంబేద్కర్ కావడం విశేషం భారత రాజ్యాంగాన్ని మీరు కాపాడుకుంటేనే భారత రాజ్యాంగం మిమ్మల్ని కాపాడుతుంది అని. భీమ్ ఆర్మీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ భీమ్ పేరుకొన్నారు.

## ఘనంగా భారతరాజ్యాంగ దినోత్సవం

### హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామికి ఘన సన్మానం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26ఇండియన్ ప్రజా కాంగ్రెస్ ,మాతృదేవోభవ సంస్థ,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక,అనేక మహిళా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ లీగల్ అడ్వైజర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ నర్రి స్వామిని శాలువతో సన్మానించి అంబేద్కర్ గారి ప్రతిమని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం పొందిన రోజు అనేక సంస్థలు ఒక న్యాయవాదిగా పనిచేస్తున్న నన్ను సన్మానించడం చాలా సంతోషకరం అంబేద్కర్ సుమారుగా మూడు సంవత్సరాలు కష్టపడి భారత్ రాజ్యాంగాన్ని నిర్మించడం కోసం ప్రపంచంలోని రాజ్యాంగంల అన్నింటిని చదవడం జరిగింది నవంబర్ 26న రాజ్యాంగ ముసాయిధను రాజ్యాంగ పరిషత్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ రోజుని భారత జాతీయ న్యాయ దినోత్సవం గా భారతదేశ వ్యాప్తంగా జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ న్యాయ సేవల ద్వారా అనేకమందికి ఉచిత న్యాయ సలహాలు రాజకీయ సామాజిక రంగాల్లో సలాలిస్తున్నటువంటి అంబేద్కర్ వారసత్వాన్ని న్యాయవాద వృత్తి ద్వారా ముందుకు తీసుకుపోతున్న న్యాయవాది నర్రి స్వామి నీ సన్మానించడం మా సంస్థలన్నీ అంటే తరపున సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ కృష్ణమూర్తి,పుష్పాంజలి,విజయదుర్గ ఫైనాన్స్ రాజు,మోసం చంద్రశేఖర్, మజ్జిగ కృష్ణ,రాజేశ్వరి, నక్కరాజు,అనిమల్ల శ్రీరామ్, ప్రతిజ్ఞ చారి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు..



## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

మిర్యాలగూడ , నవంబర్ 26:-(? వార్త మిర్రర్) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో నవంబర్ 26న 1949 భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా మంగళవారం రామచంద్రగూడెం వై జంక్షన్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను అంతస్తు (హెూదా)లోను, అవకాశములోను సమానత్వము చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ఠాపూర్వకంగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న రాజ్యాంగాన్ని సమర్పించుకున్నామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. కార్యక్రమంలో ఉబ్బపల్లి భాస్కర్, ధైద కిరణ్, ఆకారపు రాములు, దైద గోపి , రామ్, నాగయ్య,అవిరెండ్ల సందీప్ కుమార్, పోలేపాక సురేందర్, వట్టెపు.సుధీర్, కొత్తపల్లి సైదులు, దైద శరత్ కుమార్, మహంకాళి సురేష్, దైద శ్రీకాంత్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, దైద సురేష్ కత్తుల అవినాష్, ఉబ్బపల్లి మహేష్, కందికంటి లక్ష్మణ్, కనక చంటి, కందికంటి విష్ణు, దైద.పవన్, ఉబ్బపల్లి.ప్రసాద్, బొల్లంపల్లి సైదులు కొత్తపల్లి. మనీ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.



### జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ

### ఆహారం సరైన క్వాంటిటి, క్వాలిటీ అందించడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో గల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను మంగళవారం రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాలను పరిశీలించారు. కిచెన్ ( వంటశాల ) చూస్తుండగా క్వాంటిటీ లేని వంటలు, నాణ్యత లోపం, అన్నం ఉడకకా బియ్యం లాగా, పెరుగు, పప్పు, సాంబారు నాణ్యత మరియు క్వాంటిటి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యతో పాటు, అన్ని సౌకర్యాలు బాగున్నాయి, మరుగుదొడ్ల సౌకర్యం బాగుంది అని తెలిపారు. పప్పు,సాంబారు నాణ్యత లేదు, వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సింది, గత వారం రోజుల నుండి గుడ్లు ఇవ్వలేదని, నిన్న గుడ్డు పెట్టారని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ నేను కిచెన్ లో పరిశీలించి మీ దగ్గరకు వచ్చాను, నేను చూశానని విద్యార్థులకు తెలిపారు. టిఫిన్ ఏమి ఇస్తున్నారు. మాంసం, గుడ్లు ఎన్ని సార్లు ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారు. వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్న ఇచ్చారు అని తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం, 5 సార్లు గుడ్లు ఇవ్వాలి మీకు ఇస్తున్నార అని అడిగారు. విద్యార్థులు ఇవ్వడం లేదు అని చెప్పడంతో,కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లలకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కోత పెడుతున్నారు. పాల నుండి మొదలుపెడితే ఏది పిల్లలకు సరైన క్వాంటిటి, క్వాలిటీ అందించడం లేదని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు. సమస్య తెలుసుకొని పాఠశాలలో పర్యటించి విద్యార్థుల సమస్యని పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాన్ని ప్రారంభించిన  లిఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 26:–( వార్త మిర్రర్) ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం జాలుబాయ్ తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్కి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎక్కువ పని దినాలు చేసిన ఉపాధి హామీ కూలీలను, ఎంపీడబ్ల్యూ వర్కర్లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, ఆర్. జగ్గారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, బిఎల్ఆర్ బ్రదర్స్  ఎంపీఓ, ఎంపీడీఓ (ఎఫ్ఏసి) మాతంగి రమేష్, ఎపిడి బాలకృష్ణ, పంచయత్ రాజ్ ఎఇఇ వరలక్ష్మి, సేర్ఫ్ ఏపీఎం కృష్ణమూర్తి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ కళావతి, టిఏ పురుషోత్తం,  ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్యం, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తేమ పేరుతో పత్తి రైతులను ఇబ్బంది పెడితే ఉద్యమిస్తాం

### - బిజెపి నాయకులు.. పుల్లగూర్ల కృష్ణారెడ్డి



కల్వకుర్తి,నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:– సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద తేమ పేరుతో పత్తి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కల్వకుర్తి మండల బిజెపి నాయకులు పుల్లగూర కృష్ణారెడ్డి అన్నారు.తేమ, తరుగు,పేరుతో పత్తి రైతులను సిసిఐ నిర్వాహకుల సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,తద్వారా రోజుల తరబడి పత్తి రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు అని కృష్ణారెడ్డి మండిపడ్డారు. పత్తి నాణ్యతగా ఉన్నప్పటికీ రైతులను ఇబ్బందుల కు గురిచేస్తూ దళారులు తీసుకొచ్చే పత్తి మాత్రం దర్జాగా కొంటున్నారని మండిపడ్డారు.అధికారులు సైతం పర్యవేక్షణ చేయకపోవడంతో కింది స్థాయి సిబ్బంది ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఓవైపు పత్తి రైతులు చలికి వణుకుతూ ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరగా ఉందన్నారు.పత్తి రైతులకు మోసం జరిగితే ఉద్యమిస్తామని కల్వకుర్తి మండల బిజెపి నాయకులు పుల్లగూరల కృష్ణారెడ్డి హెచ్చరించారు.



## రాజ్యాంగానికి రక్షణ ఏది.?

## కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు

మిర్యాలగూడ , నవంబర్ 26:– (వార్త మిర్రర్)ప్రస్తుతం భారతదేశంలో పరిస్థితిని చూస్తే రాజ్యాంగానికి తక్షణ కరువైందని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పీఠిక పఠనం విద్యార్థులతో విద్యార్థులతో చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కనీస రక్షణ లేకుండా పోతుందని భారత రాజ్యాంగం పట్ల ప్రస్తుత సమాజానికి అవగాహన ఎంతో అవసరమని ఆయన తెలిపారు, భారతదేశంలో ప్రజాప్రతినిధులు భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికై రాజ్యాంగంపైన ప్రమాణం చేసి ఇప్పుడు రాజ్యాంగాన్ని  తుంగలో తొక్కే    పరిస్థితిలో ఉందని ఆయన అన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య మాట్లాడుతూ దళితుడు రాజ్యాంగం రాసిన దేశంలో దళితులకు కనీస రక్షణ లేకుండా పోయిందని బిజెపి ప్రభుత్వం దళితులను ఊచకోత కోయిస్తున్నారన్నారు .కార్యక్రమంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు బొంగరాల వెంకయ్య, జిల్లా నాయకులు బొంగరాల వెంకటయ్య, దైద దేవయ్య, వెంకన్న పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 26:–( వార్త మిర్రర్) అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లి, చిట్యాల గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో  అసెంబ్లీ నియోజకవర్గ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ అభివృద్ధిశాఖ అభివృద్ధి పనులను, సీసీ రోడ్లకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఒక సంవత్సరం పూర్తి కావస్తోందన్నారు. ఈ ఏడాది కాలంలో అప్పుల కుప్పగా ఉన్న మన రాష్ట్రాన్ని ఒక్కొకటిగా సరిచేసుకుంటూ , ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను విజయవంతంగా అందించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ, గ్రామీణ అభివృద్ధి జరగాలి అంటే కేవలం అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# మహిళలు కాళ్లకు పట్టీలు పెట్టుకోవడానికి నమోషీగా ఫీల్ అవుతున్నారా

### ఇవి తెలుసుకుంటే వెంటనే పెట్టుకుంటారు..

తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి 26ఈ మధ్య కాలంలో మహిళలు వెండి పట్టీలు పెట్టుకోవడానికి నమోషీగా ఫీల్ అవుతుంటారు. అయితే, పట్టీలు పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే వెంటనే వాటిని ధరిస్తారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం..మహిళలు పట్టీలు పెట్టుకోవడం వల్ల వారి పాదాలు అందంగా కనిపిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంట్లో ఆడ పిల్ల ఉందంటే కచ్చితంగా కాళ్లకు పట్టీలు పెట్టుకుని ఘల్లు ఘల్లు మని మోగాల్సిందే. ఈ సంప్రదాయం పురాతన కాలం నుంచి కొనసాగుతుంది. అయితే, ఈ మధ్య కాలంలో క్రమంగా ఈ సంప్రదాయం కనిపించడం లేదు. ముఖ్యంగా సిటీలో ఉన్న మహిళలు, ఆడపిల్లలు పట్టీలు పెట్టుకోవడం నమోషీగా ఫీల్ అవుతారు. అయితే, పట్టీలు కేవలం పాదాల అందం కోసం మాత్రమే కాదు.. అనారోగ్య సమస్యలు చెక్ పెట్టడానికి కూడా సహాయపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మహిళలు వెండి పట్టిలు ధరిస్తే ఆరోగ్యానికి ఎంత మేలు? వాటిని ధరించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల ఏంటి? అనే విషయాలను తెలుసుకుందాం.ప్రయోజనాలు:వెండి శరీరాన్ని చల్లబరుస్తుంది. బాడీ హీట్‌తో బాధపడేవారికి వెండి పట్టీలు ధరిస్తే కాస్త ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉంచుకోవచ్చు. అంతేకాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెండి పట్టీలు ధరించడం వల్ల శరీరంలో కాళ్ల నుండి శక్తిని నిల్వ చేస్తుంది. పట్టీలు పెట్టుకోవడం ద్వారా ఎముకలు దృఢంగా తయారవుతాయి. ఆర్థరైటీస్ సమస్యతో బాధపడేవారు వెండీ పట్టీలు పెట్టుకోవడం ద్వారా కాస్త ఉపశమనం పొందువచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఆడువారు వెండి పట్టీలు, ఉంగరాలు, మెట్టెలు ధరించడం వల్ల ఆర్థరైటీస్ సమస్య తగ్గుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా వెండి ధరించడం వల్ల మానసికంగా ఉంతోషంగా ఉంటారని నిపుణులు అంటున్నారు.హార్మోన్ల సమతుల్యత..వెండి



పట్టీలు ధరించడం వల్ల మహిళల్లో హార్మోన్ స్థాయిలు సమతుల్యం అవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొంతమంది ఆడవారు పీరియడ్స్ వచ్చిందంటే అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. పొత్తి కడుపులో నొప్పి, నడుం నొప్పి, చిరాకు, నీరసం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. అయితే, ఈ సమస్యలు తగ్గడానికి వెండి పట్టిలు ఎంతో సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని నయం చేస్తుందని.. గర్భాశయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడు తుందని అంటున్నారు. వెండి పట్టిలు ధరించడం వల్ల శరీరంపై అయ్యే గాయాలు కూడా త్వరగా నయం అవుతాయి. ఇన్ ఫెక్షన్ లతో పోరాడే శక్తి కూడా లభిస్తుందని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుందని నిపుణులు అంటున్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం..రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:–కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు తామున్నామనే భరోసాను కల్పించారు.  తదుపరి ఒక్కో మృతుడి కుటుంబానికి రూ"5000 రూపాయల చొప్పున నలుగు కుటుంబాలకు ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా రూ"20,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుల వివరలోకి వెళ్తే కడ్తాల్ మండలంలోని బాబ్రీ,కేశని సత్యమ్మ,ఈరెడి సందీప్ రెడ్డి,ఇస్లావత్ శ్రావ్య, అందజేశారు.  ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ  రాములు నాయక్ మహేష్ యాదగిరి రెడ్డి ఇర్షాద్ కుమార్  వకీల్ యాదయ్య శ్రీను వెంకటేష్ శేఖర్ జగన్ యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి “భరోసా”.

### - బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి.ఊర్కొండ నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలం  మాదారం గ్రామంలో జల్లి బంధిగయ్య అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న వెంటనేబిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు,కబడ్డీ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అదే విధంగా వారీ ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ  కుటుంబానికి తక్షణ సహాయంగా రూ “ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండుగ విజయవంతంగా చేయాలి

### - ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి,నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఈనెల 28,29,30 తేదీల్లో మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగ విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పనిచేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,జూపల్లి కృష్ణారావు,దామోదర్ రాజనర్సింహలు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నెల 28,29,30 తేదీలలో నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని,ముఖ్యంగా రైతు రుణమాఫీతో రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుండి 30 వేల మంది రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ఈ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు,ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు.ఈ నెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని ఈ మొదటి రోజు సదస్సుకు ఉమ్మడి ప్రజాప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.

## వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందజేయాలి ప్రభుత్వాన్ని కోరిన సామాజికవేత్త, డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్ లను మీ హామీ ప్రకారం  అందజేయాలని తెలిపారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గ్రామాలలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు 420 హామీలని తెలంగాణ ప్రజలకు తెలుసు అని అన్నారు. మీరు విద్యార్థులకు స్కూటీలు ఇవ్వలేరని తెలుసు, రైతు భీమా ఇవ్వలేరని తెలుసు, రైతు బంధు పెంచలేరని తెలుసు, పంటపై 500 బోనస్ రైతులకు ఇవ్వలేరని తెలుసు, మహిళలకు ప్రతినెల 2500 ఇవ్వలేరని కూడా తెలుసు, చదువుకునే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేరని కూడా తెలుసు, బీసీ కుల వృత్తుల అభివృద్ధి కోసం అందించే గొర్ల పంపకాలని, చాపల పంపకాలని ఇవ్వలేరని తెలుసు, మహిళల గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు కేసిఆర్ కిట్లు ఇవ్వలేరని తెలుసు, కనీసం రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా ఇస్తామన్న పెన్షన్లను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## ఘనంగా బెలిదే రమేష్ గుప్తా జన్మదినోత్సవ వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 26:మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు,మాజీ ఉపసర్పంచ్,మాజీ ఎంపీటీసీ బేలిదే రమేష్ గుప్తా జన్మదిన వేడుకలు కీసరలో ఘనంగా నిర్వహించారు.కీసరలోని పెద్దమ్మ దేవాలయం ప్రాంగణంలో జరిగిన జన్మదిన వేడుకలకు జిల్లాలోని వివిధ మండలాలు,మున్సిపాలిటీల నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.జన్మదిన వేడుకలు పురస్కరించుకుని వందలాదిమంది అయ్యప్ప భక్తులకు అన్న సంతర్పణ చేశారు.పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు,కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## మిర్యాలగూడ సరాయే మీరాలం పెద్ద మస్జిద్ కమిటి ఎన్నికలు నిర్వహించాలి

### కలెక్టర్ కు ముసల్లియానే మస్జిద్ వినతి

మిర్యాలగూడ , నవంబర్ 26:–( వార్త మిర్రర్ )వక్ఫ్ బోర్డు పరిధిలోని మిర్యాలగూడ మస్జిదే సరాయి మీరాలం  కమిటి ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ ముసల్లియానే (నమాజ్ చేసే వారు) మస్జిదే సరాయి మీరాలం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీకి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా మసీదు సభ్యులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ బోర్డు పరిది లోని పురాతన మస్జిదే సరాయి మీరాలమ్ (పెద్దమస్జిద్) కమిటీ కార్యవర్గం గడువు ఈ నెల 16న ముగిసిందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మస్జిద్ కమిటి ఎన్నికలు జరగలేదని, ఒకే వ్యక్తి అతనికి సంబంధించిన మద్దతుదారుల  నిర్వహణలో చాలా లోపాలు ఉన్నాయని, నిధులు కూడా పక్కదారి పట్టాయని ఆరోపించారు.  పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆస్తులు ఉన్నప్పటికీ వాటికి గుర్తింపు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక చోరవ తీసుకొని ప్రజాసామబద్ధంగా మస్జిద్ కమిటీ కార్యవర్గం ఎన్నికలు నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు నిర్వహించి కొత్త కమిటిని నియమించాలని, వక్ఫ్ బోర్డు అధికారులను ఆదేశించాలని కోరారు.  కార్యక్రమంలో  సాధారణ కమిటీ సభ్యులు ఎండీ.అస్లం ఎం ఎ.నాహిద్, ఖాజా హమీదుద్దీన్, జహంగీర్, మోయిద్, సమిఖాద్రీ. జుబేర్, జమీర్, ఆరిఫ్, ముజీబ్ ఉన్నారు.